నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY



సంపుటి : 13 సంచిక : 183 రంగారెడ్డి | మంగళవారం 03 నవంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 03-11-2026 November | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada



కోలుకుంటున్న రాప్తాడు బాలిక

ఆరోగ్యం మరింత మెరుగు

- బులెటిన్ విడుదల చేసిన మణిపాల్ వైద్యులు
- వైద్యుల సూచనలకు స్పందిస్తున్న విద్యార్థిని
- ఆస్పత్రి నుంచి శుభవార్త వచ్చిందన్న మంత్రి లోకేశ్
- స్నేహితురాలు లక్ష్మి ధైర్యసాహసాలకు ప్రశంసలు

నిర్భయవార్త ప్రతినిధి : అనంతపురం జిల్లా రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రి వైద్యులు గురువారం ఉదయం బాలిక ఆరోగ్య పరిస్థితిపై సంతోషకరమైన సమాచారం అందించారని పేర్కొన్నారు. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని విద్యార్థిని స్పందిస్తోందని వెల్లడించారు.బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోందన్న వార్త తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఇది ఊరటనిచ్చే విషయమన్నారు. విద్యార్థిని పూర్తిగా కోలుకుని మళ్లీ చిరునవ్వులతో మన ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



లక్ష్మి ధైర్యానికి ప్రశంసలు

రాప్తాడు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఓ వ్యక్తి రంపంతో దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. దాడి జరుగుతున్న సమయంలో బాధితురాలి స్నేహితురాలు లక్ష్మి ధైర్యంగా ముందుకొచ్చి దుండగుడిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఆమె కూడా గాయాలపాలైంది.లక్ష్మి ధైర్యసాహసాలను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దుండగుడిని చూసి భయపడి పారిపోకుండా, స్నేహితురాలిని రక్షించేందుకు ఆమె ప్రయత్నించిందని కొనియాడారు. బాధితురాలిని కాపాడేందుకు లక్ష్మి చూపిన తెగువ అభినందనీయమన్నారు.ఈ ఘటనలో ప్రభావితమైన రెండు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

- అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రజావాణిలో 221 దరఖాస్తుల స్వీకరణ



నిర్భయవార్త ప్రతినిధి : ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోంతో కలిసి ఆయన ప్రజల నుంచి మొత్తం 221 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యలు, పట్టాల సవరణ, సాగునీటి వనరుల దుర్వినియోగం, ఇతర సమస్యలపై ప్రజలు కలెక్టర్‌కు వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చినకోట్యా నాయక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువు పొడగించాలి

నామినేషన్లు వేసే వరకు ఓటరు నమోదుకు అవకాశం కల్పించాలి
తెలంగాణ సీఈఓను కోరిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత
తమ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి



హైదరాబాద్: నిర్భయవార్త ప్రతినిధి : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువు పొడగించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బీఆర్ కేఆర్ భవన్‌లో తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) సి.సుదర్శన్ రెడ్డితో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు గడువు పొడగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు గడువు

హైదరాబాద్‌ను క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చాలి

అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్:నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్ సిటీగా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని సీఎ ం రేవంత్ రెడ్డి అ ధికారులను ఆ దేశించా రు. సో మవారం జూ బ్లీ హి ల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఐలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

‘గ్రీన్ ట్యాంకర్ల’పై ప్రజలకు అవగాహన కల్పించండి..

నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్‌స్కేపింగ్, గార్డెనింగ్‌తో పాటు ఇతర

ఈవీఎంలు, SIR పై చర్చకు రెడీనా?..

రాహుల్ గాంధీకి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సవాల్



హైదరాబాద్: నిర్భయవార్త ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలంతా సంకల్పం తీసుకోవాలని అమిత్ షా అన్నారు. సోమవారం నిజాం కాలేజీ ఎదుట ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు వేలాది మంది కార్యకర్తల నడుమ బీజేపీ ‘మహా పాదయాత్ర’ అత్యంత కోలాహలంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలంతా పునరంకితం కావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, అరాచకత్వాన్ని అంతం చేయడమే కమల దళం లక్ష్యం కావాలన్నారు. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యంతో నిజాం మెడలు వంచి హైదరాబాద్‌ను విముక్తి చేశారని అమిత్ షా గుర్తుచేశారు.

‘మోడీజీ అబద్ధాలు ఆపండి’..

‘నేను కాదు మీరే విదేశీయుల సహాయంతో పదవిలో ఉన్నారు’..
ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ కౌంటర్

ధైర్యం ఉంటే చర్చకు



ఢిల్లీ: నిర్భయవార్త ప్రతినిధి :
తనను ఉద్దేశించి, తన విదేశీ పర్యటనలపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన విమర్శలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలతో అబద్ధాలు చెప్పడం ఆపాలని మోడీకి సూచించారు. విదేశీ సాయం వల్లే నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారని, వారి మద్దతుతో ఇప్పటికీ పదవిలో కొనసాగుతున్నారని సంచలన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సోమవారం ప్రధాని మోడీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విదేశీయుల నియంత్రణలో ఉందని, విదేశీయుల మద్దతుతోనే నడుస్తోందన్నా. విదేశీ సోషల్ మీడియా కూడా పూర్తిగా మీకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

చర్చకు సిద్ధమా?:

ఈ అంశాలపై తనతో బహిరంగ చర్చకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాహుల్ చాలెంజ్ చేశారు. ఏ వేదికపైనైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మోడీకి

రావాలన్నారు. అయితే తనకు తెలిసిన విషయాల

నిర్భయవార్త

సంపాదకీయం


మంగళవారం 04 నవంబర్ 2026

నెట్టింట్లో దోపిడీ..!

ఒకప్పుడు దొంగ ఇంట్లోకి రావాలంటే తలుపులు బద్దలు కొట్టాలి. ఇప్పుడు అలాంటి అవసరమేమీ లేదు. మన ఇంటి చిరునామా కూడా తెలియని వ్యక్తి ఎక్కడో కూర్చొని ఒక ఫోన్‌కాల్‌తో మన జీవితంలోకి చొరబడతాడు. పోలీసు అధికారినని, ప్రభుత్వ సంస్థ నుంచి మాట్లాడుతున్నానని నమ్మిస్తాడు. మనల్ని భయపెట్టి, మన చేతులతోనే మన డబ్బును కాజేస్తాడు. చట్టం భ్రమలో పెట్టి, సాగించే ఈ ఆధునిక మోసానికి పెట్టిన పేరే 'డిజిటల్ అరెస్టు'. ఆధార్‌తో అక్రమ సిమ్ తీసుకున్నారని, మన పేరుతో వచ్చిన పార్శిల్‌లో మాదకద్రవ్యాలు ఉన్నాయని, బ్యాంకు ఖాతా ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగపడిందని బెదిరిస్తారు. పోలీసు యూనిఫాం, నకిలీ పత్రాలు, పోలీసు స్టేషన్ నేపథ్యంతో వీడియో కాల్‌లో కనిపించి నమ్మిస్తారు. విచారణ పేరుతో ఫోన్ కట్ చేయనివ్వరు. కుటుంబ సభ్యులతో మాట్లాడనివ్వరు. కేసు నుంచి బయటపడాలంటే డబ్బు బదిలీ చేయాలని ఆదేశిస్తారు. తాత్కాలిక ధ్రువీకరణ, ఆర్థిక లావాదేవీల పరిశీలన, సెక్యూరిటీ డిపాజిట్ అంటూ కొత్త కథలు అల్లుతారు. నిజానికి భారత చట్టాల్లో డిజిటల్ అరెస్టు అనే ప్రక్రియే లేదు. అయినా ఈ మోసాలు కొనసాగుతున్నాయి. ఇటువంటి మోసాల్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం వల్ల ఖాతాదారులు సొమ్ము కోల్పోతే, ఆ నష్టానికి తగిన పరిహారం చెల్లించేలా నిబంధనలు రూపొందించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆర్‌బిఐని ఆదేశించడం సరైనది.జాతీయ సైబర్ నేరాల నివేదికల పోర్టల్‌కు డిజిటల్ అరెస్టు మోసాలపై 2024లో 1,23,672 ఫిర్యాదులు అందాయి. ఈ ఏడాది జూన్ 30 నాటికి 16,377 ఫిర్యాదులు నమోదయ్యాయి. అన్ని రకాల ఆర్థిక సైబర్ మోసాలను కలిపి చూస్తే 2021 నుంచి 2025 వరకు 65.89 లక్షలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. బాధితులు కోల్పోయిన మొత్తం రూ.55 వేల కోట్లకు పైమాటే. ఈ నేరాల వెనుక పనిచేస్తున్నది ఒకరిద్దరు వ్యక్తులు కాదు. నకిలీ సిమ్‌కార్డులు, మ్యూల్ ఖాతాలు, నకిలీ గుర్తింపులు, సాంకేతిక సేవలు.. వీటన్నిటి నిర్వహణతో ఒక సమాంతర నేర వ్యవస్థే నడుస్తోంది. ఈ మోసాలకు సామాన్యులే కాదు, ఉన్నత విద్యావంతులు, ఉన్నత పదవుల్లో పనిచేసినవారూ బలవుతున్నారు. హైదరాబాద్‌లో 80 ఏళ్ల రిటైర్డు ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగిని బెంగళూరు పోలీసులమని, సీబీఐ అధికారులమని నమ్మించి రూ.1.14 కోట్లు కాజేశారు. పుణెలో ఒక రిటైర్డు న్యాయమూర్తిని ఐపీఎస్ అధికారినని చెప్పిన వ్యక్తి మనీలాండరింగ్ కేసులో ఇరికిస్తానని బెదిరించి కోటి రూపాయలకు పైగా దోచుకున్నాడు. హైదరాబాద్‌లోనే 66 ఏళ్ల రిటైర్డు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను ఈడీ, ఎన్ఐఏ అధికారులమని నమ్మించి రూ.98,888 కాజేశారు. ఇటీవల అహ్మదాబాద్‌లో 83 ఏళ్ల రిటైర్డు నేవీ అధికారిని సీబీఐ అధికారులమని నమ్మించి రూ.42.5 లక్షలు దోచుకున్నారు. నేరస్తులు సీనియర్ సిటిజన్లనే లక్ష్యంగా చేసుకోవటం ఒక వ్యూహం! వారి వద్ద జీవితకాలపు పొదుపు, పెన్షన్, బ్యాంకు డిపాజిట్లు ఉంటాయి. అదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. పోలీసు, కోర్టు, సీబీఐ పేర్లు వినగానే భయపడతారు. పిల్లలు దూర ప్రాంతాల్లో ఉండటం, ఒంటరితనం, కుటుంబానికి చెడ్డపేరు వస్తుందనే ఆందోళన కూడా వారిని బలహీనపరుస్తాయి. ఈ మానసిక స్థితిని నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.అయితే మన వివరాలు, ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా, కుటుంబ సభ్యులు, ఉద్యోగం, ఆర్థిక లావాదేవీల వంటి సమాచారం నేరగాళ్లకు ఎలా అందుతోంది? ఇది కీలకమైన ప్రశ్న. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఆసుపత్రులు, బీమా సంస్థలు, విద్యాసంస్థలు, ఆన్‌లైన్ వేదికలకు మనం సమర్పించే వివరాలు భద్రంగా ఉండటం లేదు. ప్రజల డేటా సరుకుగా, వనరుగా మారుతోంది. మనం ఏ వస్తువు కొంటున్నాం, ఏ ఆసుపత్రికి వెళుతున్నాం, ఎక్కడ నివసిస్తున్నాం, ఏ అంశాలపై ఆసక్తి చూపిస్తున్నాం వంటి వివరాలు డిజిటల్ ప్రపంచంలో నిరంతరం నమోదవుతున్నాయి. ఇంటర్నెట్‌లో మనం వదిలే ప్రతి వివరం మన వ్యక్తిగత జీవితంపై ఒక సమాచార పత్రాన్ని తయారుచేస్తోంది. అది వాణిజ్య సంస్థలకు చేరి, మనల్ని వినిమయ ప్రపంచంలోకి లాక్కెళుతుంది. నేరగాళ్లకు చేరి, మోసాలకు ఎరగా మారుస్తోంది. భారత కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్-ఇన్) గణాంకాల ప్రకారం 2021లో 14,02,809 సైబర్ నేరాలు నమోదు కాగా, 2025లో ఆ సంఖ్య 29,44,248కు చేరింది. నాలుగేళ్లలో రెట్టింపునకు పైగా పెరిగిన ఈ సంఖ్య డిజిటల్ మోసాల తీవ్రతకు సూచిక.వ్యక్తిగత గోప్యత విషయంలో ప్రభుత్వ అధికారానికీ హద్దులు ఉండాలి. 2017లో సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం కె.ఎస్. పుట్టస్వామి కేసులో వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించింది. అది రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రసాదించే జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలో అంతర్భాగమని స్పష్టం చేసింది. ప్రజల సమాచారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దానిని అనవసరంగా సేకరించినా, దుర్వినియోగపరిచినా అది కూడా గోప్యతా హక్కుకు భంగమే అవుతుంది. డిజిటల్ వెూసగాళ్లను అడ్డుకోవడంతోపాటు పౌరుల వ్యక్తిగత జీవితాల్లోకి అనధికారంగా చొరబడే వ్యవస్థలను నియంత్రించాలి. మన సమాచారంపై మనకే హక్కు ఉండాలి. ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలది, సమాచారాన్ని సేకరించే సంస్థలది. మనకు కావలసింది కేవలం డిజిటల్ ఇండియా కాదు.. భద్రమైన డిజిటల్ ఇండియా!

క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక భరోసా కల్పించాలి

ఒక ఇంట్లో క్యాన్సర్ నిర్ధారణ అయితే మొదట కలిగేది ప్రాణభయం. ఆ వెంటనే తలెత్తేది చికిత్స ఖర్చు ఎలా భరించాలన్న ప్రశ్న. జబ్బుతో పోరాడాల్సిన కుటుంబం అప్పులు, ఆస్తుల అమ్మకం, మందుల బిల్లులతోనూ పోరాడాల్సి రావడం అత్యంత విషాదకరం. కొత్త ఔషధాలు ఆశలు పెంచుతున్న ఈ కాలంలో అవి సామాన్యులకు అందుబాటులో లేకపోతే వైద్య పురోగతికి పూర్తి అర్థం ఉండదు.ఈ నేపథ్యంలో కేంద్ర ఔషధ ధరల నియంత్రణ సంస్థ 137 రకాల క్యాన్సర్ మందుల వ్యాపార మార్జిన్‌ను గరిష్ఠ చిల్లర ధరలో 30 శాతానికి పరిమితం చేసింది. సవరించిన ధరలు నవంబర్ 9 నుంచి అమల్లోకి రానున్నాయి. కొన్ని మందుల ధరలు 70 శాతం వరకు తగ్గే అవకాశముందని అధికారిక అంచనా. గతంలో ఈ మందుల పంపిణీ వ్యవస్థలో సగటున 170 శాతం ధరల పెరుగుదల ఉండటం ఈ చర్య అవసరాన్ని స్పష్టం చేస్తోంది.కానీ వ్యాపార మార్జిన్‌కు పరిమితి పెట్టడమే మొత్తం సమస్యకు పరిష్కారం కాదు. తయారీదారు నిర్ణయించే ప్రారంభ ధరే అధికమైతే తగ్గించిన చిల్లర ధర కూడా పేద కుటుంబానికి అందనిదిగానే ఉంటుంది. పేటెంట్ ఉన్న మందులకు ప్రత్యామ్నాయాలు తక్కువగా ఉండటంతో ధరల పోటీ పరిమితమవుతుంది. మందుల కొనుగోలు ధర, రాయితీలు, ఆసుపత్రి బిల్లుల మధ్య తేడాలను పారదర్శకంగా వెల్లడించాలి. ఔషధ ధర తగ్గిన మేరకు ఇతర సేవల రుసుములు పెరగకుండా పర్యవేక్షణ ఉండాలి.2019లో 42 క్యాన్సర్ మందులపై చేపట్టిన ఇలాంటి చర్యతో అనేక బ్రాండ్ల గరిష్ఠ ధరలు భారీగా తగ్గాయి. అయినప్పటికీ రోగులు వాస్తవంగా చెల్లించిన మొత్తం అదే స్థాయిలో తగ్గిందా అనే ప్రశ్న ముఖ్యం. ఒకే ఔషధానికి వేర్వేరు ఆసుపత్రుల్లో వేర్వేరు బిల్లులు రావడం నివారించడానికి కొనుగోలు ధర నుంచి తుది చెల్లింపు వరకు స్పష్టమైన లెక్కలు అవసరం.సమస్య తీవ్రత గణాంకాల్లోనూ కనిపిస్తోంది. భారత వైద్య పరిశోధన మండలి అంచనా ప్రకారం 2025లో దేశంలో దాదాపు 15.7 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యే అవకాశముందని భావించారు. జాతీయ ఆరోగ్య ఖాతాల ప్రకారం 2022--23లో మొత్తం ఆరోగ్య వ్యయంలో 43.4 శాతం ప్రజలు తమ సొంత జేబుల నుంచి భరించిన ఖర్చే. ఇవి క్యాన్సర్ రోగులకే సంబంధించిన లెక్కలు కాకపోయినా వైద్య ఖర్చులు కుటుంబాలపై మోపుతున్న భారాన్ని తెలియజేస్తాయి.క్యాన్సర్ చికిత్స అంటే మందుల ఖరీదు మాత్రమే కాదు. పరీక్షలు, శస్త్రచికిత్సలు, కీమోథెరపీ, రేడియేషన్, ప్రయాణం, వసతి, పనిదినాల నష్టం అన్నీ కలిసి కుటుంబ ఆదాయాన్ని కుదిపేస్తాయి.



ఇంట్లో సంపాదించే వ్యక్తికే వ్యాధి సోకితే పరిస్థితి మరింత సంక్లిష్టమవుతుంది. పిల్లల చదువు ఖర్చులు, వృద్ధుల సంరక్షణ, నెలవారీ అవసరాలు ఒకేసారి ఎదురవుతాయి. ఒక నెల మందుల కోసం చేసిన అప్పు తరువాతి నెల చికిత్సను ఆపే పరిస్థితి తలెత్తకూడదు.అందుకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్ధారణ, చికిత్స నదుపాయాలు పెంచాలి. నాణ్యమైన జనరిక్, బయోసిమిలర్ ఔషధాల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలి. ఆరోగ్య బీమాలో చికిత్స అనంతర మందులు, అవసరమైన పరీక్షలకు కూడా తగిన రక్షణ కల్పించాలి. గ్రామీణ రోగులకు సమీపంలోనే వైద్యసేవలు అందేలా ఏర్పాట్లు విన్తరించాలి. ఆసువత్రుల్లో చికిత్స ప్రారంభించడానికి ముందే అంచనా వ్యయాన్ని తెలియజేయడం, అందుబాటులో ఉన్న పథకాలపై మార్గదర్శనం చేయడం కూడా అవసరం.ధరల నియంత్రణ వల్ల మందుల లభ్యత తగ్గకుండా తయారీ, నిల్వ, పంపిణీ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించాలి. ప్రకటించిన ధరల తగ్గింపు నిజంగా రోగుల బిల్లుల్లో కనిపిస్తుందో లేదో నిరంతరం సమీక్షించాలి. క్యాన్సర్ బాధితులకు సానుభూతి మాటలకన్నా సకాలంలో చికిత్స, అందుబాటు ధరలు, ఆర్థిక భరోసా ముఖ్యం. రోగి బతకాలా, అప్పులపాలు కావాలా అనే పరిస్థితి ఏర్పడకూడదు.ప్రాణాలను కాపాడే వైద్యం సంపన్నుల ప్రత్యేక సౌకర్యం కాదు; ప్రతి కుటుంబానికి అందాల్సిన ప్రాథమిక భరోసా. క్యాన్సర్‌పై పోరాటంలో ప్రాణాలను కాపాడటంతోపాటు కుటుంబాల ఆర్థిక భవిష్యత్తును కూడా కాపాడగలిగినప్పుడే వైద్యవ్యవస్థ నిజమైన విజయం సాధించినట్లు

(సి.హెచ్. ప్రతావ్)

ముందుగా వాళ్ళు పుస్తకాలను తగలబెట్టారు...

జర్మన్ కవి, నాటకకర్త హెన్రిచ్ హైన్ 1823లో రాసిన 'అల్మాన్సోర్' నాటకంలోని ఈ ప్రముఖ వాక్యాలు సెంట్రల్ బెర్లిన్ లోని బెబెల్‌ప్లాట్జ్ చౌరస్తాలో ఉన్న 'బిబ్లియోథెక్ స్మారకం'పై చెక్కబడి ఉన్నాయి. 1933 మే 10న నాజీలు జరిపిన పుస్తకాల దహనకాండను ఇది గుర్తు చేస్తుంది. నాడు జర్మన్ విద్యార్థి యూనియన్ సభ్యులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు తమ సిద్ధాంతాలకు "వ్యతిరేకమైనవి"గా భావించిన 25,000 కంటే ఎక్కువ పుస్తకాలను తగలబెట్టి నాశనం చేశారు. నాజీల ప్రభుత్వ మద్దతుతో చేపట్టిన ఈ సెన్సార్‌షిప్, సాంస్కృతిక విధ్వంసక ప్రచారంలో మార్క్సిస్ట్, కమ్యూనిస్ట్ సాహిత్యం ప్రధాన లక్ష్యంగా మారింది. కార్ల్ మార్క్స్ పుస్తకాలతో సహా 4000 కంటే ఎక్కువ ఇతర శీర్షికల ప్రతులతో పాటు హైన్ రచనలను కూడా నాజీలు తగలబెట్టారు. పశ్చిమ బెంగాల్‌లో పూజా ఉత్సవాల సమయంలో సిపిఎం, ఇతర వామపక్ష సంస్థలు ఏర్పాటు చేసిన వస్తుక ప్రదర్శనలపై దాడి చేయడానికి బుల్డోజర్లు, ఆయుధాలు ధరించిన పోలీసులు, గూండాలు, అల్లరి మూకలను పంపడం ద్వారా బిజెపి-ఆర్ఎస్ఎస్ తమ నాజీ పూర్వీకులు 1930 లలో చేసిన అవమానకరమైన చర్యను పునరావృతం చేశాయి. రాష్ట్రంలో బిజెపి పాలనలో జరిగిన మొదటి శరదోత్సవాల సమయంలో వామపక్ష, అభ్యుదయ పుస్తక ప్రదర్శనశాలలు ధ్వంసయత్నాలు, విధ్వంసాలు, రాక్షసకాండలు, బెదిరింపులను ఎదుర్కొన్నాయి. ఈ దాడులు బహిరంగ పఠనం, రాజకీయ చర్చలు, అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే ఆలోచనలను స్వీకరించే స్వేచ్ఛ వంటి బెంగాల్ యొక్క సుదీర్ఘ సాంస్కృతిక సంప్రదాయపు మూలాలనే దెబ్బతీస్తున్నాయి.బెంగాల్ పండుగల సమయంలో వామపక్ష పార్టీలు, ఇతర సంస్థలు నడిపే పుస్తకాల దుకాణాలు కొత్తేమీ కాదు. ఇది 1950ల నాటి సంప్రదాయం. కామ్రేడ్ ముజఫర్ అహ్మద్ మొదటి సారిగా దుర్గా పూజ పండాల్ దగ్గర పుస్తకాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. రాజకీయ సాహిత్యం, అభ్యుదయ రచనలు, చరిత్ర, వివిధ సామాజిక అంశాలపై పుస్తకాలు, మార్క్సిస్ట్ మేధావుల రచనలతో కూడిన స్టాళ్లు ...పూజ వండుగల సంబరాలలో, సంబంధిత సాంస్కృతిక కార్యకలాపాలలో అంతర్భాగంగా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వీటిని సందర్శించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈ సుసంపన్న మైన సంప్రదాయాన్నే రాజకీయ జోక్యం, బెదిరింపులు, రౌడీయిజం ద్వారా దెబ్బ తీయడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ లు ప్రయ త్ని స్తున్నాయి.సందర్శకులకు ఈ స్టాళ్లు రాజకీయ ఆలోచనలను పరస్పరం పంచుకోవడం, సంభాషించుకోవడం, కార్పొరేట్- మతతత్వ కూటమి ప్రచార బాకాగా మారిన మీడియా సృష్టించే ప్రధాన ప్రవంతి కథనాలను ప్రశ్నించే ఆలోచనలకు వేదిక కావడం మూలంగా ఇవి హిందుత్వ శక్తుల ప్రధాన లక్ష్యంగా మారాయి. విశ్వవిద్యాలయాలు, తరగతి గదులు, ప్రైవేట్ లైబ్రరీలను దాటి ఈ స్టాళ్లు ఆలోచనలను ప్రజలందరూ తిరుగాడే ప్రదేశాలకు తీసుకెళ్తాయి. మున్సిపల్ నిబంధనలు, అనుమతుల పేరు చెప్పి, ప్రభుత్వం కండబలాన్ని ఉపయోగించి రాజకీయంగా బెదిరించడం ద్వారా బహిరంగ ప్రదేశాలను ఆక్రమించే, ఆలోచనలను ప్రచారం చేసే, సమాజ సాంస్కృతిక జీవితంలో పాల్గొనే హక్కును అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు. తమకు నచ్చిన రాజకీయ, సైద్ధాంతిక వ్యవస్థను ప్రశ్నించే ఆలోచనలను మూగబోయేలా చేయడం, నిర్బంధంగా ఒకే కథనాన్ని ప్రజల ఆలోచనల మీద రుద్దడమే వీరి లక్ష్యం.?**వున్తకాలు రేకెత్తించే ప్రశ్నలకు భయపడితే...**ఫ్రాంకోయిస్ ట్రుఫాట్ 1966లో తీసిన 'ఫారెన్‌హీట్ 451' చిత్రం (రే బ్రాడ్‌బరీ అదే పేరుతో రాసిన నవల ఆధారంగా) పుస్తకాలు రేకెత్తించే ప్రశ్నలకు భయపడి వాటిని నిర్మూలించడానికి ప్రయత్నించే ఒక నిరంకుశ సమాజాన్ని ఊహిస్తుంది. ఆ సమాజంలో పున్తకాలు నిషేధించబడతాయి. వాటిని తగలబెట్టే బాధ్యత ఫైర్‌మెన్‌లకు అప్పగిం చబడుతుంది. ప్రజలు విమర్శనాత్మక ఆలోచన చెయ్యడం నుండి మినహాయించబడతారు. ఆమోదించబడిన కొన్ని ఆలోచనలకే పరిమితమై, స్వతంత్ర ఆలోచనను వినాశకరమైనదిగా భావించేలా శిక్షణ పొందుతారు. ఆ సమాజంలో పుస్తకాలు ప్రమాదకరమైనవి, ఎందుకంటే అవి ప్రపంచం గురించిన ప్రత్యామ్నాయ దృక్పథాలను పట్టిస్తాయి, పాఠకులు ప్రస్తుత వ్యవస్థకు ప్రత్యామ్నాయాలను ఊహించుకోవడానికి దోహదపడతాయి.పుస్తకాలను తగలబెట్టడం ద్వారా నాజీలు తమ పాలనా దృక్పథానికి సరిపోని రచనలను, మేధో సంప్రదా యాలను నిర్మూలించడానికి ప్రయత్నిం చారు. పుస్తకాలను తగలబెట్టే సమయంలో నాజీ పార్టీ ముఖ్య ప్రచారకుడు, రీచ్ ప్రచార మంత్రి జోసెఫ్ గోబెల్స్ మాట్లాడుతూ, " జర్మనేతర స్ఫూర్తికి



విరుద్ధమైన వాటికి తగిన సత్కారం జరుగుతుంది" అని ప్రశంసించారు. ఏ రచయితల పుస్తకాలను తగలబెడుతున్నారో ఆ రచయితలను "మేధో మురికి" అనీ, "యూదు సాయుధ సాహిత్యకారులు" అని తూలనా డాడు. జర్మన్ భాషా సాహిత్యాలను శుద్ధి చేయవలసిన అవసరాన్ని, సాంప్రదాయ జర్మన్ విలువలను స్పష్టం చేయవలసిన అవనరాన్ని వివరించే ప్లకార్డులు ప్రదర్శించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వామపక్ష పుస్తక స్టాళ్లపై దాడులను సమర్థిస్తూ మాట్లాడిన మాటలు అచ్చం నాజీల మాటలను పోలి ఉన్నాయి. " దేశ వ్యతిరేక, సనాతన ధర్మ వ్యతిరేక రచనలను" ప్రచురించడానికి ఎవరినీ అనుమతించబోమని ఆయన ప్రకటించారు. స్టాళ్లను నడుపుతున్న వాలంటీర్లను, వాటిని రక్షిస్తున్న వారిని "బొద్దింకలు, నల్లులు, దిమాగీ నక్సల్స్, టుక్డే టుక్డే గ్యాంగ్" అని సంబోధిస్తూ వారిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరులో రాష్ట్ర అసెంబ్లీ వేదికగా పండాళ్ల వెలుపల సిపిఎం పుస్తక స్టాళ్లను అనుమతించవద్దని పూజా కమిటీలను ఆదేశించడం ద్వారా ఆయన ఘర్షణ వాతావరణం సృష్టించడానికి నాంది పలికారు.సంఘ్ పరివార్ చేసే పుస్తకాల విధ్వంసం, స్టాళ్లను నడుపుతున్న వారిపై దాడులు... ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ పట్ల వాళ్లకున్న శత్రుత్వానికి కొనసాగింపు చర్యే. ఎం.ఎఫ్. హుస్సేన్ ప్రదర్శనలు, సహమత్ 'హమ్ సబ్ అయోధ్య'పైనా వారు చేసిన దాడులు గుర్తుకొస్తాయి. త్రిపురలో లెనిన్ విగ్రహం కూల్చివేత, ఇటీవల రాణిగంజ్‌లో రాహుల్ సాంకృత్యాయన్ విగ్రహం కూల్చివేత అన్నీ ఒకే ప్రణాళికలో భాగం. చోర్‌బగాన్‌లో జనాన్ని అదుపు చేయడానికి, ప్రజారోగ్య భద్రతకు సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఒక చిన్నారితో సహా 19 మంది ప్రాణాలు కోల్పోగా, జాదవ్‌పూర్‌లో పుస్తకాలను ధ్వంసం చేయడానికి భారీ పోలీసు బలగాలను మోహరించడం బిజెపి ప్రభుత్వ ప్రాధాన్యతల ను స్పష్టంగా తెలియజేస్తోంది.

బెదిరింపులకు సమాధానం - మరిన్ని పుస్తకాలు'

ఫారెన్‌హీట్ 451' నవలలో, పుస్తకాలను కాపాడుకోవడం అనేది తమ మేధో వారనత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నించే సమాజానికి వ్యతిరేకంగా చేపట్టిన ఒక నిరసన చర్యగా మారుతుంది. బెంగాల్‌లో పుస్తకాల స్టాళ్లను ధ్వంసం చేసే వారికి సమాధానం వాటిని రక్షించడం, పునర్నిర్మించడం, పుస్తకాలను నిరంతరం అందుబాటులో ఉంచడమే. మా కామ్రేడ్లు సాధించగలిగింది కూడా ఇదే.జాదవ్‌పూర్ స్టాల్ వంటి అనేక ప్రదేశాలలో, ప్రజల వీరోచిత ప్రతిఘటన రాష్ట్ర యంత్రాంగాన్ని వెనక్కి తగ్గేలా చేసింది. దాడులు జరిగినప్పటికీ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 100 ఎక్కువ పుస్తక స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. గూండాలు ధ్వంసం చేసిన దాదాపు అన్ని పుస్తక స్టాళ్లు మరుసటి రోజు నాటికే మళ్లీ పనిచేయడం ప్రారంభించాయి. పుస్తకాల విక్రయాలు 60 శాతం పెరిగాయనే నివేదికలు వామపక్ష, అభ్యుదయ సాహిత్యంపై ఆసక్తిని తగ్గించడానికి బదులుగా, ఈ దాడులు పుస్తక స్టాళ్ల వైపు పాఠకుల దృష్టిని ఆకర్షించాయని వెల్లడవుతున్నది.ఎంత చిన్నదైనా ఒక పుస్తక స్టాల్ బాటసారికి ఒక పుస్తకాన్ని చేతిలోకి తీసుకోవడానికి, ఒక వాదనను ప్రశ్నించడానికి, తెలియని చరిత్రను తెలుసుకోవడానికి లేదా అంతకు ముందు ఎన్నడూ ఎదుర్కొనని రాజకీయ కోణంతో మమేకమవ్వడానికి అవకాశం కల్పిస్తుంది.

ఓయూ విద్యార్థుల వసతి గృహాలకు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేయడంపై నిరసన

వసతి గృహాల కూల్చివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన



హైదరాబాద్ నవంబర్ 02 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఆశ్రయంగా నిలుస్తున్న ఈ1, డీ, ఈ2 తదితర వసతి గృహాలకు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసి, వాటిని కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నించడం సరికాదని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల చర్యలను న్యాయ విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అధికార యంత్రాంగం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరించారు. ఈ మేరకు తమ నిరసనను తెలియజేస్తూ చీఫ్ వార్డెన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు కొంపెల్లి నరేష్, దశరథ్, నాగరాజు, సురేష్, రోహన్, సతీష్, శ్రవణ్, అరుణ్, మల్లేష్, సందీప్, వెంకట్, పీడీఎస్యూ నాయకుడు నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ నవంబర్ 2 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 147 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చిన అర్జీదారుల వినతులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై చేపట్టిన చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలి

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.
ఖమ్మం జిల్లా డీపీఓ వినోద్ కుమార్



ఖమ్మం, నవంబర్ 2 నిర్భయవార్త రిపోర్టర్. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులకు సమయపాలనతో హాజరుకావాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వినోద్ కుమార్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయానికి కార్యాలయాలకు చేరుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించడం కార్యదర్శుల బాధ్యత అని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పన్నుల వసూళ్లు, గ్రామాభివృద్ధి పనులు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయాలకు వచ్చినప్పుడు కార్యదర్శులు అందుబాటులో లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఉండకూడదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, సమయపాలన పాటించకపోవడం వంటి అంశాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీపీఓ వినోద్ కుమార్ సూచించారు.

యువతను పొగాకు, మత్తు పదార్థాల వ్యసనాలకు దూరంగా ఉంచాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు.



ఖమ్మం, నవంబర్ 2 నిర్భయవార్త రిపోర్టర్. యువతను పొగాకు, మాదక ద్రవ్యాలు, తదితర వ్యసనాలకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ -- పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగాకు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థులు, యువత వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా వారికి అవగాహన కల్పించాలని, పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించాలని అన్నారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (COTPA-2003) నిబంధనలను తప్పని సరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (NTCP), COTPA-2003, పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమం (ఖీజ 4.0) ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు.మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలపై విద్యార్థులకు వివరించాలని, వ్యసనాలకు గురైన వారిని గుర్తించి వారికి సరైన కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందించాలని అన్నారు. అవసరమైన వారికి వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా పునరావాస సేవలు కల్పించాలని సూచించారు. వ్యసనాల నిర్మూలనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. యువత దేశ భవిష్యత్తు అని, వారిని వ్యసనాల నుంచి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి, వ్యసనాలకు బానిసలు కావద్దు -- జీవితాన్ని ఆనందంగా గడపండి అనే నినాదాలతో యువతలో చైతన్యం తీసుకురావాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా పొగాకు, మత్తు పదార్థాల వినియోగం నుంచి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నవంబర్- 02 నిర్భయవార్త రిపోర్టర్.ప్రజా వినతుల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన కే.రవీంద్ర బాబు సర్వే నెంబర్ 230 లో ఉన్న భూమి సర్వే చేసి రికార్డు మార్పు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏదులాపురం పట్టణానికి చెందిన పలువురు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రభుత్వ ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ ఎన్నికైన ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని వీటిని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం తురకగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బుర్ర కృష్ణ తమ గ్రామంలో కొమ్ము ఇందిరమ్మకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందని దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులందరూ మరణించినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ ఇంటికి చట్టబద్ధమైన హక్కు దారులు ఎవరైనా ఉన్నారు విషయాన్ని పరిశీలించాలని, చట్టపరమైన హక్కు దారులు ఎవరూ లేకపోతే మరో లబ్ధిదారుల్ని ఎంపిక చేసే పంపిణీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామం చెందిన ప్రజలు మత్స్య శాఖ సభ్యులు వందనం గ్రామ చెరువుకు సాగర్ ఎడమ కాలు ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించి చెరువులు నింపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ ఇరిగేషన్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్ఓ సీహెచ్. రామ్మూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చౌకదుకాణం లో మనిషికి 12 కిలోల బియ్యం, 14 రకాల సరుకులు ఇవ్వాలి వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు



కారేపల్లి నవంబర్ 2 నిర్భయవార్త రిపోర్టర్ ఎల్‌నినో కరువు ప్రభావం, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పేదలు జీవితాలు ఇబ్బందులలో పడ్డాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ కరువు ప్రభావాన్ని ఆసరా చేసుకుని కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బియ్యం, నిత్యావసర సరుకుల ధరలను పెంచేస్తున్నారన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించాల్సిన ప్రభుత్వానికి సంబంధం లేనట్టుగా చూస్తుందని విమర్శించారు. బ్లాక్ మార్కెట్ దారులపై ప్రభుత్వంనియంత్రణ కొల్పోయినట్లుగా ఉందన్నారు. ప్రతి దుకాణాల్లో సరుకుల ధరల పట్టిక ఏర్పాటు చేసేలా చూడాలని, ధరల నియంత్రణకు ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా ప్రతి మనిషికి నెలకు 12 కిలోల బియ్యం తో పాటు మంచి నూనె, కందిపప్పు, గోధుమలు. జొన్నలు. పంచదార. టీపొడి, ఉప్పు, కారం, పసుపు, చింతపండు లాంటిది 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. కరువు ప్రభావంతో కూలీలకు పనులు లేవని, ఈ సమయంలో ఉపాధీ హామీ పనిని ప్రతి కుటుంబానికి 200 రోజులు కల్పించి, కొలతలతో సంబంధం లేకుండా రోజువారీ కూలీని రూ.800 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటల వేయక, వేసిన పంటల పండక రైతులు మనోధైర్యం కోల్పోతున్నారని వారిని ఆదుకోవటానికి పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. కరువు నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో పాటు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగన్వాడి టీచర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా.

అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు...రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతామహాలక్ష్మి



ఖమ్మం, నవంబర్ 2 నిర్భయవార్త రిపోర్టర్. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ



పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తగిన చొరవ చూపాలని కోరారు. అంగన్వాడీ ఉద్యోగుల శ్రమకు తగిన గుర్తింపు, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ సంక్షేమ శాఖ మంత్రి కి సమస్యలు విన్నపించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి లకు 18 వేల వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10000 అంది ఇవ్వాలని, పెన్షన్ విధానం అమలు ఆయా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని అద్దె భవనాలకు వేతనం చెల్లించాలని, బి ఎల్ ఓ అదనపు బాధ్యతల నుండి తొలగించాలని పిల్లల మెనూ ఛార్జీలు ఉపయోగించాలని పిఎఫ్, ఈఎస్ఐ హెల్త్ కార్డులు అందించాలని 25 లక్షల జీవిత ప్రమాద బీమా అందించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఝాన్సీ రాణి, హస్నాభి, ఏటీసీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కారేపల్లి సెక్టర్ నాయకులు కడారి లక్ష్మి , అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

ప్రభుత్వానికి సీపీఎం జిల్లా కమిటీ వినతి



మెదక్ టౌన్ :-నిర్భయవార్త ప్రతినిధి : జిల్లా కేంద్రంలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని సీపీఎం మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మెదక్ గ్రీవెన్స్‌లో డీఆర్ఓ అంబదాస్ రాజేశంకు పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ మాట్లాడుతూ.. మెదక్‌లో ఇండియన్, భారత్ గ్యాస్ ఏజెన్సీలు మాత్రమే ఉన్నాయని, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు పరిసర మండలాల్లో హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఏజెన్సీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు.మెదక్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 350కుపైగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆహారం తయారు చేసేందుకు హెచ్‌పీ గ్యాస్ కనెక్షన్లనే వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గ్యాస్ అయిపోయినప్పుడు రీఫిల్ కోసం కౌడిపల్లి మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని, దీంతో అంగన్‌వాడీ సిబ్బంది, కుటుంబ వినియోగదారులు రవాణా పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కౌడిపల్లిలో సైతం గ్యాస్ నిల్వలు లేకపోతే అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆహారం వండిపెట్టడం కష్టంగా మారుతోందన్నారు.ప్రజలు, అంగన్‌వాడీ కేంద్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకుని మెదక్ జిల్లా కేంద్రంలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే. మల్లేశం, పార్టీ సభ్యులు దుర్గ వెంకట్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్

సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేక సమావేశం



మేడ్చల్ మల్కాజ్గిరి అనవంబర్ 02 నిర్భయవార్త ప్రతినిధి: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, స్థానిక ప్రజలకు కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌తో ప్రత్యేకంగా సమావేశమై డంపింగ్ యార్డ్ సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా అనేక సంవత్సరాలుగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన, గాలి, నీటి కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యపై ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.డంపింగ్ యార్డ్ సమస్య కేవలం జవహర్‌నగర్‌కే పరిమితం కాకుండా పరిసర ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణ



పరిరక్షణకు సంబంధించిన కీలక అంశమని పేర్కొన్నారు. ప్రభుత్వం, సంబంధిత శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ రూపొందించి, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ చేపట్టడంతోపాటు స్థానిక ప్రజలకు శాశ్వత ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జవహర్‌నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యను రాష్ట్రస్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార దిశగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, పల్లె సత్యం వంశరాజ్, మాజీ కార్పొరేటర్లు సంగారెడ్డి మనోదర్ రెడ్డి, ప్రేమల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గజ్జేల్ శంకర్, డీఎస్ఎస్ వెంకటేశ్వర్లు, నాయకం భాస్కర్, కోశాధికారి పోలాస కిరణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీర్ల భుజంగం, కొలిపాక సాయికిరణ్, కన్నేబోయిన రాజు యాదవ్, జడల బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, వడుపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరి రాసులకు వర్ష గండం



నారాయణ్ ఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కుప్పలుగా పోసుకొని ఆరబెట్టే తరుణంలో సందర్భంలో వర్షం రైతులకు గండంగా మారింది. నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో రైతులు వరి ధాన్యాన్ని కుప్పలుగా పోసుకుని ఆరబెట్టుకున్నారు. సాయంత్రం ఒక్కసారిగా వర్షం రావడంతో రైతులు ఆయా వరికుప్పలను టార్పాలిన్ కవర్ తో కప్పి ఇండ్లకు బయలుదేరారు. కాగా కొందరు రైతులు ఇప్పుడిప్పుడే వరి కోతలు ప్రారంభించగా వారికి వర్షం ఇబ్బందికరంగా మారింది.

సీసీఐ ధరలతో పత్తి సాగు రైతులకు తీవ్ర నష్టం



సదాశివపేట నిర్భయవార్త ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట మండలం ఎన్ని కరువు ప్రాంతాలుగా గుర్తించాలి: సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి సదాశివపేట: విదేశాల నుండి దిగుమతి చేసుకునే పట్టికి కస్టమ్స్ సుంకం మినహాయింపును డిసెంబర్ 31వరకు పొడగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని దీంతో పేదలు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రేవంత్ సర్కార్ ముందస్తు ప్రణాళికలతో నాయకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి పంట మార్కెట్కు వస్తున్న సమయంలో దిగుమతి పట్టిపై సుంకం. మినహాయింపును తొలగించడం వల్ల విదేశీ పత్తి చౌకగా అందుబాటులోకి వచ్చి దేశంలో పండే పత్తి పంటకు డిమాండ్ తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు పండించిన పత్తికి ఇప్పటికే గిట్టుబాటు ధర లభించడం లేదని, ఇతర పత్తి సాగుకు 60 వేల రూపాయలు పెట్టుబడి రైతులు పెట్టారని కౌలు రైతులు మరో అదనంగా 20 నుండి 20వేల వరకు భూములకు కవులు చెల్లించారని దీంతో ఎకరాకు 85వేల రూపాయల వరకు ఖర్చు వచ్చిందన్నారు. ఎకరాకు 4 క్వింటాళ్ల పత్తి మాత్రమే వస్తుందన్నారు. మద్దతు ధర క్వింటాల్ కు 8,267నుండి 8,667రూపాయల వరకు చెల్లి స్తున్నరన్నారు. ప్రైవేటు వ్యక్తులు క్వింటాల్కు ?7000 నుండి 7500 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సీ 2ం50శాతం సూత్రంతో గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించి రైతులకు పరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఎల్.బి.స్టేడియంలో ముమ్మరంగా కళరిప్పయట్టు శిక్షణ శిబిరం



నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

రాబోయే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (KIYG) 2026 పోటీల కోసం తెలంగాణ కళరిప్పయట్టు అసోసియేషన్ (KATG), తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATG) అధికారిక భాగస్వామ్యంతో నిర్వహించిన మొదటి విడత రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరం విజయవంతంగా ప్రారంభమైంది. 2026 ఆగస్టు 26న SATG సహకారంతో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో మొత్తం 36 మంది నైపుణ్యం కలిగిన మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 ప్రత్యేక శిక్షణ శిబిరాల కోసం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఎంపిక చేసిన 28 క్రీడాంశాలలో కళరిప్పయట్టు కూడా సగర్వంగా చోటు దక్కించుకుంది.

ఈ తీవ్రమైన మొదటి విడత శిక్షణ శిబిరం 2026 అక్టోబర్ 29 నుండి 2026 నవంబర్ 2 వరకు కొనసాగింది. జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, అత్యుత్తమ స్థాయి శిక్షణ అందించడానికి ఇండియన్ కళరిప్పయట్టు ఫెడరేషన్ (IKF) జాతీయ కోచ్‌లు శ్రీజయన్ పి.ఇ., అంబరీష్ కె.కె ల పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించబడింది. రాష్ట్రంలో సాంప్రదాయ మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహిస్తూ నిరంతరం సహకారం అందిస్తున్న SATG నాయకత్వానికి–ముఖ్యంగా డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ఎం.రవి కుమార్‌కి KATG ట్రెజరర్ డాక్టర్ ఆది భవాని శంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అభ్యాస ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఫేర్‌వెల్, గ్రాడ్యుయేషన్ వేడుకలు





నిర్భయవార్త ప్రతినిధి : వనస్థలిపురం: హయత్‌నగర్ లోని ప్రముఖ విద్యాసంస్థ అభ్యాస మహిళా డిగ్రీ కళాశాల ఫేర్‌వెల్ పార్టీ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంఈ రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ కామర్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పాట్రిక్ ఆంథోనీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథి, ప్రిన్సిపాల్, డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డాక్టర్ పాట్రిక్ ఆంథోనీ మాట్లాడుతూ... మహిళా విద్యాభివృద్ధే సమాజ సమగ్ర వికాసానికి పునాది అని స్పష్టం చేశారు. పట్టభద్రులైన విద్యార్థినులు ఇక్కడితో ఆగిపోకుండా ఉన్నత చదువులు, పరిశోధనలు, పోటీ పరీక్షల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక సాంకేతికత, పోటీ నైపుణ్యాలను నిరంతరం అందిపుచ్చుకుంటూ స్వశక్తితో సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం: ప్రిన్సిపాల్ డాక్టర్ మహేందర్

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేందర్ పవిరాల మాట్లాడుతూ... విద్యార్థినులకు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా, నైతిక విలువలతో కూడిన సమగ్ర నాణ్యమైన విద్యను అందించడమే అభ్యాస మహిళా డిగ్రీ కళాశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వయం సాధికారత సాధించేలా తమ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో విశేష శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ సౌకర్యాలతో పాటు నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు నిరంతరం తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. ఇక్కడి నుంచి వెళ్లే ప్రతి విద్యార్థిని సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబడి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు:

అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ క్లాసికల్ నృత్యాలతో ప్రారంభించి, తెలంగాణ జానపద గీతాలు, దేశభక్తి గీతాలు, సినీ గీతాలకు విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. విద్యార్థినుల ఫ్యాషన్ వాక్, బృంద నృత్యాలు, నాటికలు ప్రాంగణంలో నందడి నెలకొల్పగా, తోటి విద్యార్థుల ఈలలు, చప్పట్లతో సభా ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కె. మల్లేష్, బి. శ్యాంసుందర్ రెడ్డి, ఎల్. సునీత, అధ్యాపకులు లవకుమార్, ఇబ్రహీం, రాజేష్, స్రవంతి, అశ్విని, బిందు, దివ్య, సునిత, చందన, శ్రీనివాస్ మరియు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఎరుకల కుటుంబానికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం వినతి
నిరుపేద గిరిజనుల ఆత్మగౌరవ హక్కును కాపాడాలి:
ూూూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ డిమాండ్



నిర్భయవార్త ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా:

రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధి బృందం సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కోనేటి నరసింహ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పథకంలో సమాజంలో అత్యంత వెనుకబడిన ఆదివాసి గిరిజన ఎరుకల వర్గానికి న్యాయమైన వాటా దక్కాలని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు వేలాది మంది ఎరుకల పేదలు ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా, ఆఫ్ లైన్ ద్వారా, కలెక్టరేట్ ప్రజావాణిలో మరియు హౌసింగ్ డీఎం కార్యాలయాలలో దరఖాస్తులు సమర్పించారని ఆయన గుర్తుచేశారు.

అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయాలి: కోనేటి నరసింహ

"ఎన్నో ఏళ్లుగా సరైన గూడు లేక, అద్దె ఇళ్లలో, గుడిసెలలో దుర్భర జీవితం గడుపుతున్న నిరుపేద ఎరుకల కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూడాలి. అధికారికంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హత కలిగిన కుటుంబానికి ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలి. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజన వర్గాలకు గూడు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత" అని కోనేటి నరసింహ వ్యాఖ్యానించారు. పేద ఎరుకల ప్రజల హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని, అర్హులందరికీ ఇళ్లు దక్కేంతవరకు తమ ఉద్యమం ఆగదని ఆయన హెచ్చరించారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు స్పందిస్తూ.. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థిని చంద్రకళ మృతికి న్యాయం చేయాలి

-రూ.25 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
-ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన

నిర్భయవార్త ప్రతినిధి : కరీంనగర్ :



శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థిని డాకోరి చంద్రకళ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, ఆమె మృతికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మాదిగ విద్యార్థి సమాఖ్య ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసనకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ స్టూడెంట్ పవర్ ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇంజం వెంకట్ స్వామి మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థిని చంద్రకళ మృతికి సంబంధించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆమె మరణానికి కారణమైన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో ఇటువంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారికి అవసరమైన రక్షణ, మానసిక భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని సూచించారు. చంద్రకళ కుటుంబానికి న్యాయం జరిగే వరకు సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఆర్‌పీఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి బొర్రా భిక్షపతి మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేంద్ర మాదిగ, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చెంచల నవీన్ మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు దండు వరలక్ష్మి మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ బుద్ధుల వాణి, ఎంఎస్ఎఫ్ శాతవాహన విశ్వవిద్యాలయ అధ్యక్షులు చింతల అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు బోయినీ కొమురయ్య మాదిగ, చిలుముల రాజయ్య మాదిగ, తడగొండ శంకర్ మాదిగ, దండు అంజయ్య మాదిగ, కొత్తూరు రాజన్న మాదిగ, అల్వాల అనిల్ మాదిగ, ఖాతా మల్లన్న మాదిగ, దండు మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ భీమనపల్లి శేఖర్ గుండెపోటుతో ఆకస్మిక మృతి

సొంత గ్రామం వెల్మకన్నెలో భౌతికకాయానికి నివాళులర్పించిన టీయూడబ్ల్యూజే, ఐజేయూ నేతలు
శేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని యూనియన్ భరోసా

నిర్భయవార్త ప్రతినిధి : వనస్థలిపురం:



ప్రజాశక్తి, సూర్య దినపత్రికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మన్సూరాబాద్ విలేకరిగా సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ భీమనపల్లి శేఖర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న జర్నలిస్ట్ లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వెలమకన్నే గ్రామంలోని శేఖర్ నివాసానికి చేరుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరణించిన శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్చారు. ఈ కష్టకాలంలో శేఖర్ కుటుంబానికి యూనియన్ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. శేఖర్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ జే. కిషన్ (రాధా కిషన్), జిల్లా సంయుక్త కార్యదర్శి గొల్లంపల్లి ఆంజనేయులు, కోశాధికారి శశిపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బాణాల మధుసూదనాచారి, చాపల శ్రీనివాస్, నర్రి రమేష్, దేవయ్య తదితరులు ఉన్నారు. శేఖర్ అకాల మరణం పట్ల స్థానిక పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎలైట్ కరాటే చాంపియన్‌షిప్‌లో ప్రీమియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల పతకాల పంటలి

గ్రాండ్ మాస్టర్ సుదర్శన్ ఝా పర్యవేక్షణలో మెరిసిన మునగనూరు, గుడిమల్కాపూర్ శాఖల క్రీడాకారులు
కూకట్‌పల్లిలో ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి పోటీలు


నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:



కూకట్‌పల్లిలోని నవ్యభవి గార్డెన్స్‌లో నిర్వహించిన 'ఎలైట్ కరాటే చాంపియన్‌షిప్–2026 (సీజన్–1)' రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రీమియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కరాటే విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి పతకాల వంట వండించారు. అకాడమీ మునగనూరు మరియు గుడిమల్కాపూర్ శాఖలకు చెందిన క్రీడాకారులు తమ అసాధారణ పోరాట పటిమ, క్రమశిక్షణతో బరిలోకి దిగి వివిధ విభాగాలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో కియాన్ష్ ఛెత్రి అత్యుత్తమ ప్రదర్శనతో 2 గోల్డ్ మెడల్స్ సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అలాగే నమాల దేవాన్ష్ ఒక గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. సాన్వి వొమ్మిడిచెట్టి (సిల్వర్), వుదగండ్ల సిద్ధార్థ (సిల్వర్), గుడెల్లి ప్రణీత (సిల్వర్), పనుగంటి పవిత్ర (సిల్వర్) రజత పతకాలు సాధించారు. ఆవుల మేఘన, ఎస్. భార్గవ్ సాయి, పెరుమాళ్ల అద్విక్ ఒక్కొక్కరు ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్ చొప్పున సాధించి సత్తా చాటారు. గుడెల్లి వర్షిత్, యుహాన్ రామ్ చెరో 2 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకోగా.. చిలుంపురం విహాన్, ఆవుల హరిత, పల్లె జైస్వంత్, మామిడి హర్షవర్ధన్, జన్ను నిఖిలేష్, దిల్లి అర్జున్ రెడ్డిలు ఒక్కొక్క బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థులను పోటీలకు సమాయత్తం చేయడంలో గ్రాండ్ మాస్టర్ సుదర్శన్ ఝా, కోచ్‌లు ఎం. దిలీప్‌రాజ్, లక్ష్మీకాంత్ ప్రత్యేక శిక్షణనిచ్చి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, కఠిన శ్రమ, క్రమశిక్షణే ఈ విజయానికి కారణమని కొనియాడారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ క్రీడలకు మద్దతుగా నిలుస్తున్న తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థాయి విజయాలు ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో మన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి వేదికలపై తెలంగాణ ఖ్యాతిని మరింతగా చాటిచెప్పాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పతక విజేతలను, పాల్గొన్న విద్యార్థులందరినీ అకాడమీ ప్రతినిధులు ఘనంగా అభినందించారు.

రూల్స్ పాటించని టపాసుల దుకాణాలు..

-నారాయణఖేడ్ లో ఇష్టరాజ్యంగా ఏర్పాటు
- ప్రభుత్వ ఆఫీసులు,స్కూల్ కాంప్లెక్స్ వద్ద విక్రయాలు
-అధికారుల తనిఖీలు శూన్యం.



నారాయణ్ ఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి :దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా (టపాసుల) దుకాణాన్ని ఏర్పాటు చేయడానికి అనేక శాఖల అనుమతులు కావాలి,అనేక నిబంధనలు ఉన్నాయి,మరి నారాయణఖేడ్ పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక దుకాణాలకు అనుమతులు గాలికొదిలి గవర్నమెంట్ సముదాయాలు, స్కూల్ కాంప్లెక్స్ జోన్ లో విక్రయిస్తున్నారు. బాణాసంచా దుకాణాలు ఊరు బయట ఏర్పాటు చేస్తే బాగుంటుందని నారాయణఖేడ్ పట్టణ వాసులు కోరుతున్నారు.

ఏఏ శాఖల అనుమతులు కావాలి

బాణాసంచా దుకాణం ఏర్పాటుకు ప్రధానంగా పోలీసు శాఖ మరియు అగ్నిమాపక శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలి.తాత్కాలిక దుకాణాల లైసెన్స్ ను డిఎస్పీ,సిఐలు లేదా జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేస్తారు. ఇందుకోసం నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్ లేదా నిర్దేశిత ఫారమ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ప్రమాదాల నివారణకు గానూ అగ్నిమాపకదల శాఖ అధికారులు దుకాణ ప్రాంగణాన్ని పరిశీలించి నిరభ్యంతర పత్రం (Fire NOC) జారీ చేస్తారు.స్థానిక సంస్థలు మున్సిపాలిటీ / గ్రామ పంచాయతీ / రెవెన్యూ శాఖల అనుమతులు కూడా తప్పనిసరి.మైదానాలు లాంటి ప్రభుత్వ స్థలంలో దుకాణం ఏర్పాటు చేస్తుంటే రెవిన్యూ శాఖల అనుమతులు తప్పనిసరిగా కావాలి.ప్రైవేట్ స్థలంలో అయితే యజమాని ఒప్పంద పత్రంతో పాటు స్థానిక సంస్థల ట్రేడ్ వర్మిషన్,నిరభ్యంతర పత్రం అవసరమవుతుంది.వాణిజ్య పన్నుల శాఖ (+ూ) లైసెన్స్ పొందే ప్రక్రియలో భాగంగా జీఎస్టీకి సంబంధించిన రశీదులు లేదా చలానా ప్రక్రియను కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది.

అనుమతులకు కావలసిన ముఖ్యమైన పత్రాలు

మీ సేవ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా చెల్లించిన నిర్దేశిత లైసెన్స్ ఫీజు చలానా రశీదు.అగ్నిమాపక శాఖ జారీ చేసిన ఫైర్ నిరభ్యంతర పత్రం,దుకాణం ఏర్పాటు చేసే స్థల యజమాని అనుమతి పత్రం లేదా మున్సిపల్/రెవెన్యూ అధికారుల ల్యాండ్ పర్మిషన్,దుకాణానికి సంబంధించిన బ్లూప్రింట్ సైట్ ప్లాన్,దరఖాస్తుదారుడి గుర్తింపు కార్డు,చిరునామా పత్రం మరియు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో,స్థానిక నిబంధనల ప్రకారం దీపావళికి కొన్ని వారాల ముందే ఆన్‌లైన్ (మీసేవ లేదా రాష్ట్ర పోలీసు పోర్టల్) ద్వారా ఈ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.ఇవన్నీ పూర్తి చేసిన తర్వాత,దుకాణం ఏర్పాటు స్థలాన్ని పోలీసులు పరిశీలించి ధ్రువీకరించుకున్న అంత సక్రమంగా ఉంటే అనుమతులు జారీ చేయాలి.

దీపావళి టపాసుల దుకాణాలకు భద్రతా నిబంధనలు

ప్రతి బాణాసంచా దుకాణానికి మధ్య కనీసం మూడు అడుగుల దూరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి,అధికారులు కేటాయించిన మైదానంలో లేదా జనావాసాలకు దూరంగా ఉన్న నిర్దేశిత ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలి, దుకాణాల మధ్య దూరం ఒక దుకాణానికి మరో దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఖచ్చితంగా ఉండాలి,ప్రతి దుకాణంలోనూ ఐదు కిలోల చొప్పున రెండు డ్రై కెమికల్ పౌడర్ సిలిండర్లు, 200 లీటర్ల నీటి డ్రమ్ములు మరియు ఇసుక బకెట్లను సిద్ధంగా ఉంచాలి,దుకాణాల ఏర్పాటులో వస్త్రం లేదా టార్పాలిన్ వాడకూడదు,రేకుల షెడ్డును మాత్రమే అనుమతిస్తారు. అలాగే దుకాణాలలో 18 ఏళ్లలోపు చిన్నారులను పనిలో పెట్టుకోకూడదు.దీపావళి పండుగకు కనీసం 15 నుండి 20 రోజుల ముందు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలి.తాత్కాలిక దుకాణం ఏర్పాటు కోసం ఇన్ని అనుమతులు,నిబంధనలు ఉంటే నారాయణఖేడ్ లో ఏర్పాటు చేసే దుకాణాలకు ఎన్ని అనుమతులు ఉన్నాయో అధికారులు తెలపాల్సి ఉంది.

నిబంధనలు పాటించాలి ఫైర్ స్టేషన్ ఎస్పై వీరేశం..

నిబంధనలు పాటించని టపాసుల దుకాదారులకు లైసెన్స్ ఇవ్వమని నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్ ఎస్పై వీరేశం అన్నారు. ప్రజల భద్రత దృశ్య ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. లేనిచో వారికి లైసెన్స్ ఇవ్వడం జరగదని ఒకవేళ లైసెన్స్ తీసుకున్న తర్వాత నిబంధనలు ఉల్లంఘిస్తే వారి షాపులను వెంటనే సీజ్ చేస్తామని చెప్పారు.

మాక్ పార్లమెంట్‌లో మెదక్ విద్యార్థిని ప్రతిభ.

రాష్ట్రస్థాయిలో జిల్లాకు ప్రథమ స్థానం.
ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఆర్తి చంద్ర ఎంపిక.
విద్యార్థులు దేశానికి మంచి నాయకులుగా ఎదగాలి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్



,మెదక్ ప్రతినిధి:- నిర్భయవార్త ప్రతినిధి :విద్యార్థులు చదువుతోపాటు ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంపొందించుకుని భవిష్యత్తులో దేశానికి మంచి నాయకులుగా ఎదగాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు ప్రథమ స్థానం తీసుకొచ్చిన శంకరంపేట ఆర్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్తి చంద్రను సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అభినందించి సత్కరించారు. హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీ గోదావరి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి 66 మంది విద్యార్థులు పాల్గొన్నారని కలెక్టర్ తెలిపారు. ఈ పోటీల్లో మెదక్ జిల్లా తరఫున పాల్గొన్న ఆర్తి చంద్ర డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించి ప్రతిభ చాటిందన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపికై రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఆర్తి చంద్ర పదో తరగతిలోనూ మంచి ర్యాంకు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థిని ఆర్తి చంద్రతోపాటు ఆమెకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్, పీజీటీ లింగమయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, సహకరించిన సోషల్ ఫోరం బాధ్యులు నర్సింలు, రవిబాబులను కలెక్టర్ సత్కరించారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఏఎంఓ సుదర్శన్‌మూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న చేగుంట ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ



చేగుంట నిర్భయవార్త ప్రతినిధి : చేగుంట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా పలువురికి ఆర్థిక సహాయం అందించారు. సోమవారం చేగుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేటుగా పనిచేస్తున్న ఆయాలకు రెండు నెలలకు సంబంధించిన రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు స్వీపర్‌గా పనిచేస్తున్న ఆయాకు రూ.1,000 ఆర్థిక సాయం అందించారు.అలాగే చేగుంట గ్రామానికి చెందిన నిరుపేద, ఒంటరిగా జీవిస్తున్న మిట్టపల్లి అంజయ్యకు జీవనోపాధి అవసరాల నిమిత్తం రూ.2,000 ఆర్థిక సహాయం అందించి తన వంతు చేయూతనిచ్చారు.ఇదే విధంగా చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయ నిర్వహణ 5000 రూపాయలు , దీపధూప నైవేద్యాల కోసం ప్రతి నెలా రూ.1,000 అందిస్తానని గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ నెలకు సంబంధించిన మొత్తాన్ని కూడా ఆలయానికి అందజేశారు. సామాజిక బాధ్యతతో పేదలకు, అవసరంలో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆలయాల నిర్వహణకు కూడా తన వంతు సహకారం అందిస్తూ మొహమ్మద్ రఫీ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం సహాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి నేడు ప్రత్యేక వేదిక వినియోగదారుల దినోత్సవం నిర్వహణ



మెదక్ టౌన్నిర్భయవార్త ప్రతినిధి : :-విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లాలోని రైతులు, గృహావసర విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మీటర్లలో లోపాలు, అధిక విద్యుత్తు బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు తీగలకు సంబంధించిన సమస్యలు, ఇతర ఫిర్యాదులను ఈ వేదికపై అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మెదక్, తూప్రాన్ డివిజనల్ కార్యాలయాలతో పాటు జిల్లాలోని అన్ని సబ్ డివిజనల్ కార్యాలయాలు, జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.వినియోగదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు నేరుగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు. రైతులు, గృహావసర విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ కోరారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్





చేగుంట నిర్భయవార్త ప్రతినిధి :చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు గారి నానమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చేగుంట ఒకటో వార్డు సభ్యుడు మంచికట్ల వంశీ పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యం మివ్వాలి అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ టౌన్ :-నిర్భయవార్త ప్రతినిధి :ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిబంధనల ప్రకారం నత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రజావాణిలో మొత్తం 62 ఫిర్యాదులు అందగా.. భూభారతికి సంబంధించి 25, ఇందిరమ్మ ఇళ్లపై 12, పింఛన్లకు ఒకటి, ఇతర సమస్యలకు సంబంధించి 24 అర్జీలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ లకే కాకుండా ప్రీతీ ఒక్కరూ తమ సొంత మనిషిగా భావించే, అందరివాడు మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పటేల్ జన్మదిన వేడుకలు



సదాశివపేట నిర్భయవార్త ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాజహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబీపాటిల్ జన్మదిన వేడుకలు నవంబర్ ఒకటవ తేదీ 2026 సాయంత్రం,హైద్రాబాద్ నగరం లోని తెలంగాణా సారస్వత పరిషత్ హాల్లోఒక్క హైదరాబాద్ నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి తరలి వచ్చినవివిధ సమాజాల పెద్దలుఅభిమానుల సమక్షంలో ప్రగతి శీల వీరశైవ సేవా సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందిచిన్నారుల నాట్య ప్రదర్శనలతో మొదలైన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు శ్రీ బాబూ మోహన్ దేవీ ఉపాసకులు శ్రీ. దైవజ్ఞ శర్మ జ్యోచీజ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ శ్రీ ఖ. రవికుమార్ బసవ సంక్షేమ సమితి అధ్యక్షులు శ్రీ కల్వ మల్లికార్జునప్ప తెలంగాణా వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఽ సికింద్రాబాద్ సమాజ అధ్యక్షులు శ్రీ. మాడపు వీర మల్లేశ్ టీవీ ఎల్ ఎఫ్ఫైస్ ప్రెసిడెంట్, ప్రముఖ పాత్రికేయులు శ్రీ గౌరీశంకర్ ఫెడరేషన్ నాయకులు శ్రీ సింధిర్కేరి సతీష్ తెలంగాణా వీరశైవ లింగాయత్ సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీ సంకటాల సోమేశ్వర్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులుగా మల్లెవేని సురేష్ ఏకగ్రీవ ఎన్నిక

నిర్భయవార్త ప్రతినిధి : వేములవాడ :

సమాచార హక్కు చట్టం--2005 అమలు, ప్రజల్లో అవగాహనకల్పన,ప్రజాసమస్యల పరి ష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన పల్లెకో ప్రతినిధి కార్య క్రమంలో భాగంగా, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ని యోజకవర్గ అధ్యక్షులుగా మల్లెవేని సురేష్ ని ఏకగ్రీవంగా ఎ న్ను కున్నారు.ఈ ని యా మకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి న ర్సింగోజు శ్రీధర్ కిప్రత్యే కక్ష త జ్ఞత లు తె లియజేస్తూ, నూతనంగా ఎన్నికైన మల్లెవేని సురేష్ కి జిల్లా అధ్యక్షులు పులి మధుకర్ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కమిటీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి,ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. అలాగే కమిటీల ఏర్పాటులో చురుకుగా పాల్గొంటున్న జిల్లా ఇన్‌చార్జి నర్సింగోజు శ్రీధర్ మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టాలని కోరుకున్నారు.



ప్రముఖ ఎన్నారై తాడూరి మహేష్- లక్ష్మి కుమార్తె ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

నిర్భయవార్త ప్రతినిధి :వేములవాడ :



ప్రముఖ ఎన్నారై తాడూరి మహేష్ – లక్ష్మి వారి పుత్రికలు అద్వైత, నవనీత నూతన వస్త్రాలంకరణ వేడుకలలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సాయి రూపా చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఎద్దండి రాజు –సరళ, ట్రస్టు నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ సమాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటు మా ట్రస్ట్ కు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న మా తాడూరి మహేష్ – లక్ష్మి కుటుంబం ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

బాలల హక్కులు, రక్షణపై విద్యార్థులకు అవగాహన

నిర్భయవార్త ప్రతినిధి :సిద్ధిపేట:



బాలల హక్కులు, రక్షణ, సంరక్షణపై విద్యార్థులకు అవ గాహన కల్పిం చేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామంలోని పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, చైల్డ్ హెల్ప్ లైన్ -- 1098 సేవలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. 0 నుంచి 18 సంవత్సరాల లోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాలలపై వేధింపులు, బాల కార్మికత్వం, హక్కుల ఉల్లంఘన వంటి సమస్యలపై స్పందించి అవసరమైన సహాయం అందిస్తామని పేర్కొన్నారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే 1098 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి కనకరాజు మాట్లాడుతూ.. పిల్లలను పెంచలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులు చట్టబద్ధమైన విధానంలోనే దత్తత ప్రక్రియను చేపట్టాలని సూచించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు జూ-ూ అధికారిక ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, బడికి వెళ్లాల్సిన పిల్లలు పనుల్లోకి వెళ్లకుండా చూడాలని అన్నారు. బాల కార్మికులను గుర్తించి రక్షించి తిరిగి విద్యకు చేరువ చేయాలని సూచించారు. పిల్లలతో భిక్షాటన చేయించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాలలపై వేధింపులు, బాల కార్మికత్వం, హక్కుల ఉ ల్లంఘనలు ఎక్కడైనా గుర్తించినట్లయితే వెంటనే 1098కు సమాచారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిరూప ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానలో అన్నదాన కార్యక్రమం

పేదలకు, నిరుపేదలకు అండగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్

నిర్భయవార్త ప్రతినిధి :వేములవాడ:



వేములవాడ పట్టణం లోని ప్రభుత్వ దవాఖానలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు సేవాకార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కా ర్యక్రమం పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకుడు పిల్లీ బాబురావు మా ట్లాడుతూ దాతల సహకారంతో కార్యక్రమం విజయవ ంతమైందని తెలిపారు. వేములవా డకు చెందిన విశాల షాపింగ్ మాల్ అధినేత వేముల వెంకన్న పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమానికి హరిహర డిజిటల్స్ కరీంనగర్ వాస్తవ్యులు దికొండ రాజు సహకారం అందించారు. దాతలందరికీ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పేదల కూ అండగా అనేక సేవ కార్యక్రమం లు నిర్వహిస్తున్న సాయి రూప ట్రస్ట్ ని పలువురు అభినందిస్తిన్నారు. అనేక సేవ కార్యక్రమం లు నిర్వహిస్తూ అందరిప్రశంశలుఅందుకుంటున్నది.ఇంత మంచి సేవలు చేస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ నూ.దికొండరాజుఅభినందించారు గత కొద్ది కాలముగా వీరు చేస్తున్న సేవలు గొప్పగా ఉన్నాయి అని సమాజానికి ఇటువంటి ట్రస్ట్ లు ఎంతో ఉపయోగం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో దికొండరాజు , ఎద్దండి రాజు, బోడిగే రాజు,వాసాల హరిప్రసాద్,గోశేటి నవీన్, వేముల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిపేటలో యువ సంవాద్ కార్యక్రమం.. లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ చేసిన 150 మంది యువ పౌరులు

వికసిత్ భారత్ ఏ2047 లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యం కీలకం -- ముఖ్య అతిథి డాక్టర్ జీవన్ కుమార్

నిర్భయవార్త ప్రతినిధి :సిద్ధిపేట:



కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ (మై భారత్), సిద్ధిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు, యువ పౌరులు పాల్గొని లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ చేశారు.2026 అక్టోబర్ 26 నుంచి నవంబర్ 5 వరకు దేశవ్యాప్తంగా 500 విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, వివిధ సంస్థల్లో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యువ సంవాద్ కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జీవన్ కుమార్ హాజరయ్యారు. స్పోర్ట్స్ ఐకాన్ సంజీవులు, యూత్ ఐకాన్ సంతోష్ పాల్గొని ప్రజా నాయకత్వం, క్రీడా రంగంలో ప్రతిభ, యువత ఆకాంక్షలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ముఖ్య అతిథి మధ్య ముఖాముఖి చర్చ నిర్వహించారు. పాలనలో యువత భాగస్వామ్యం, పౌర బాధ్యతలు, తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువ ఓటర్ల పాత్ర తదితర అంశాలపై విద్యార్థులు ప్రశ్నలు అడిగి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరంపై చర్చించారు.అనంతరం ప్రజాస్వామ్య విలువలు, సమాచారంతో కూడిన భాగస్వామ్యం, బాధ్యతాయుత పౌరసత్వం పట్ల తమ నిబద్ధతను చాటుతూ 150 మంది యువ పౌరులు లోక్‌తాంత్రిక్ ప్రతిజ్ఞ చేశారు.యువతను ప్రజాస్వామ్య సంస్థలకు చేరువ చేయడం, దేశ అభివృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటు దేశ నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయడమే యువ సంవాద్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వికసిత్ భారత్ ఏ2047 లక్ష్య సాధనలో యువత ఆలోచనలు, ఆకాంక్షలు, బాధ్యతాయుతమైన భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

పెద్ద అంబర్‌పేట్ లో రూ. 60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధుల మంజూరు పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పండుగుల రాజు

పెద్ద అంబర్‌పేట్ నిర్భయవార్త ప్రతినిధి :



ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 52వ వార్డులో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. హెచ్ఎండీఏ నిధులు రూ. 60 లక్షలతో హనుమాన్ నగర్ కాలనీ మరియు పోలీస్ కాలనీలలో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులతో కలిసి 52వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండుగల రాజు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలపై సూచనలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: పండుగుల రాజు

ఈ సందర్భంగా పండుగుల రాజు మాట్లాడుతూ, నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. “కాలనీలలో ఏళ్ల తరబడి నెలకొన్న మౌలిక వసతుల కొరతను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి హెచ్ఎండీఏ ద్వారా రూ. 60 లక్షల నిధులను మంజూరు చేయించారు. వర్షాకాలంలో బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న హనుమాన్ నగర్, పోలీస్ కాలనీ ప్రజలకు ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం” అని పండుగల రాజు పేర్కొన్నారు. అలాగే, నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆయన కోరారు. రాబోయే రోజుల్లో 52వ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మరింతగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

హయత్ నగర్ బంజారా కాలనీలో ఘనంగా 'దయ ఓల్డ్ ఏజ్ మ్'రెండో బ్రాంచ్ ప్రారంభం

దయ ఓల్డ్ ఏజ్ మ్' రెండో బ్రాంచ్‌ను ప్రారంభించిన ప్రముఖులు



నిర్భయవార్త ప్రతినిధి :హయత్ నగర్:


వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, ఆదరణ కోల్పోయిన పెద్దలకు అండగా నిలబడి వారికి ప్రేమ, ఆప్యాయతలతో కూడిన ఆశ్రయం కల్పించడం గొప్ప పుణ్యకార్యమని వక్తలు కొనియాడారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నగల్ బంజారా కాలనీలో నిర్వహిస్తున్న 'దయ ఓల్డ్ ఏజ్ మ్ ఢ రిహాబిలి టేషన్ సెంటర్' మూడవ వార్షిక ోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన రెండవ బ్రాంచ్‌ను ఆదివా రం ఘనంగా ప్రాం ంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, తెలంగాణ ఉ ద్యమకారుడు డాక్టర్ చెరుకు సు ధాకర్, తెలంగాణ గీత పనివారల సంఘం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, నల్గొండ జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు నుంకరి మల్లేష్ గౌడ్‌హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవన శైలిలో వృద్ధులను భారంగా భావిస్తున్న పరిస్థితులు సమాజంలో బాధాకం ంమన్నారు. జీవిత చరమాంకంలో వారికి భరోసా, నాణ్యమైన వైద్యం, సమయానికి పౌష్టికాహారం అందిస్తూ మానసిక ప్ర శాంతతను చేకూర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వై ద్యుల పర్యవేక్షణలో అనుభ వజ్ఞులైన సిబ్బందితో 'దయ ఓల్డ్ ఏజ్ మ్' గత మూడేళ్లుగా నిస్వార్థ సేవ లందిస్తూ ఆదర్శంగా నిలవడం అభి నందనీయమన్నారు. సమా జంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అల వర్చుకోవాలని, వృద్ధుల ఆశ్రవ వాలకు తమవంతు సహకారం అంది ంచాలని పిలుపుని చ్చారు. సంస్థ నిర్వాహకురాలు మానస మాట్లా డుతూ.. వృద్ధులను కన్నబి డ్డల్లా ఆదరించి, వారికి స్వచ్ఛమైన కుటుంబ వాతావరణం, ప్రేమను అందించాలనే సదుద్దేశంతోనే మూడేళ్ల క్రితం 'దయ ఓల్డ్ ఏజ్ మ్'ను ప్రారంభించామని తెలిపారు. సమాజం నుంచి వస్తున్న ఆదరణ, పలువురి ప్రోత్సాహంతోనే నేడు రెండవ బ్రాంచ్‌ను ప్రారం భించగలిగామని ఆనందం వ్యక్తం చేశారు. ఇక్కడ వృద్ధులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, మెడికల్ బృందం ఆధ్వర్యంలో 24 గంటల పర్యవేక్షణ, ఫిజియోథెరపీ, పౌష్టికాహారం, అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని వివరిం చారు. తమ సంస్థను నమ్మి బా ధ్యత లు అప్పగిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, చివరి శ్వాస వరకు వృద్ధులకు సేవ చేయడమే తమ జీవిత లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలల క్ష్మి,సంస్థ డైరెక్టర్‌రఘురాం గౌడ్, మహ్మద్ రఫీక్, జనగాం శ్రీనివాస్ గౌడ్, జనగాం పాండు గౌడ్, సావిత్రి, బీసీ సంఘాల నాయకులు స్వామి కుమార్, నీల లింగ స్వామి, పాలకూరి లింగ స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పదేళ్లు అయిందంటే నమ్మలేకపోతున్నాను.. లావణ్యతో వరుణ్ లవ్!

టాలీవుడ్‌లో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ క్యూట్ కపుల్స్‌లో వరుణ్ తేజ్- లావణ్య త్రిపాఠి జంటకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వెండితెరపై తమ కెమిస్ట్రీతో అలరించడమే కాకుండా.. నిజ జీవితంలోనూ ఒకరికొకరు తోడుగా నిలుస్తూ ఆదర్శ ప్రేమజంటగా నిలిచారు. పదేళ్ల క్రితం మొదలైన వీరి పరిచయం ఆ తర్వాత గాఢమైన ప్రేమగా మారి.. నేడు ఒక అందమైన కుటుంబ బంధంగా రూపాంతరం చెందింది. సినీ పరిశ్రమలో సెలబ్రిటీ బంధాలపై ఎన్ని రూమర్లు వచ్చినా.. తమ సంబంధాన్ని ఎంతో గౌరవప్రదంగా.. వ్యక్తిగతంగా కాపాడుకుంటూ ఈ మెగా జోడీ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.ఇటీవలే తమ పదేళ్ల పరిచయంతో పాటు వెడ్డింగ్ యానివర్సరీని పురస్కరించుకుని వరుణ్ తేజ్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన పోస్ట్ నెటిజన్ల హృదయాలను హత్తుకుంది. తమ పెళ్లి రోజు సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో లావణ్యతో ఉన్న ప్రత్యేకమైన ఫోటోలను షేర్ చేస్తూ.. తన మనసులోని ప్రేమను ఎంతో ఎమోషనల్‌గా ఆవిష్కరించారు. పదేళ్ల కాలం ఎంత వేగంగా గడిచిపోయిందో గుర్తుచేసుకుంటూ.. గడిచే ప్రతి క్షణం లావణ్యపై ఉన్న ప్రేమను మరింత పెంచుతోందని వరుణ్ తేజ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.





మనం కలిసి పదేళ్లు అయిందంటే నమ్మలేకపోతున్నాను. ప్రతి రోజు, ప్రతి ఏటా నీతో మళ్లీ మళ్లీ ప్రేమలో పడటానికి నాకు కొత్త కారణాలు దొరుకుతున్నాయి. మన ప్రపంచంలోకి వచ్చిన చిన్ని ప్రాణంతో పాటు నువ్వే నా సమస్తం.. నా హ్యాపీ ప్లేస్-- అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్ వారి మధ్య ఉన్న అపారమైన అనురాగాన్ని, ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవాన్ని ప్రతీకగా నిలిపింది. ఈ భావోద్వేగపూరిత ప్రకటన నెట్టింట ప్రత్యక్షమవ్వగానే మెగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురిసింది. వరుణ్ సోదరి నిహారిక కొణిదెలతో పాటు అల్లు శిరీష్, రుహానీ శర్మ వంటి నటీనటులు కామెంట్ సెక్షన్‌లో తమ శుభాకాంక్షలు తెలియజేశారు. మెగా అభిమానులు, నెటిజన్లు పెద్ద ఎత్తున మెసేజ్‌లు చేస్తూ ఈ క్యూట్ కపుల్‌కు దీవెనలు అందించారు. ఇటలీలో ఎంతో వైభవంగా అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహ బంధంలోకి అడుగుపెట్టిన వరుణ్-లావణ్య, నేడు ఒక పండంటి బిడ్డకు తల్లిదండ్రులుగా తమ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆస్వాదిస్తున్నారు. దశాబ్ద కాలం నాటి తమ బంధానికి అనురాగానికి గుర్తుగా నిలిచిన ఈ యానివర్సరీ పోస్ట్ వారు ఒకరికొకరు ఎంతటి బలమైన భాగస్వాములో మరోసారి చాటిచెప్పింది.


53వ ఏట వరల్డ్ క్వీన్ ఐశ్వర్య రాయ్ సంపద ఎంతంటే?



ప్రపంచ సుందరిగా కీర్తిగడించి.. భారతీయ సినిమా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన అగ్రకథానాయిక ఐశ్వర్య రాయ్ బచ్చన్ జీవితంలో మరో మైలురాయిని అందుకున్నారు. ప్రపంచ సుందరిగా కీర్తిగడించి.. భారతీయ సినిమా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన అగ్రకథానాయిక ఐశ్వర్య రాయ్ బచ్చన్ జీవితంలో మరో మైలురాయిని అందుకున్నారు. నవంబర్ 1న 53వ పుట్టినరోజును జరుపుకుంటున్న బ్యూటీ క్వీన్ మూడు దశాబ్దాల ప్రయాణంలో నటనతో పాటు వ్యాపార రంగంలోనూ అసాధారణ విజయాలు అందుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఐష్ వ్యక్తిగత సంపదకు సంబంధించిన అంచనాలు చర్చనీయాంశంగా మారాయి. ఆర్థిక అంచనాల సంస్థల ప్రకారం ఐశ్వర్య రాయ్ నికర ఆస్తుల విలువ దాదాపు 100 మిలియన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో సుమారు 830 కోట్లకు పైగా) ఉంటుందని అంచనా. నటనకే పరిమితం కాకుండా గ్లోబల్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ ఐశ్వర్య తనకంటూ ప్రత్యేక ఆర్థిక స్థిరత్వాన్ని సృష్టించుకున్నారు. అంతర్జాతీయ సౌందర్య సాధనాల సంస్థలు .. లగ్జరీ వాచ్ బ్రాండ్లతో ఆమెకు దశాబ్దాలుగా ఉన్న అనుబంధం ఐష్ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించింది. విదేశాల్లోనూ భారతీయ సినిమా గళాన్ని వినిపిస్తూ గ్లోబల్ బ్రాండ్ క్యాంపెయిన్లలో స్థానం సంపాదించుకున్న తొలి భారతీయ నటీమణులలో ఐష్ ఒకరుగా నిలిచారు. సినిమాలతో పాటు ఎండార్స్‌మెంట్ల ద్వారా వచ్చే ఆదాయమే ఆమె సంపదను భారీగా పెంచడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. బచ్చన్ కుటుంబానికి సంబంధించిన రియల్ ఎస్టేట్ ఆస్తుల విషయానికి వస్తే ముంబైలోని ప్రముఖ ప్రాంతాలతో పాటు దుబాయ్‌లోని పామ్ జుమేరా (సానిక్టరీ ఫాల్స్) ప్రాంతంలో 16 కోట్ల విలువైన లగ్జరీ విల్లాను కూడా ఈ దంపతులు కలిగి ఉన్నారు. ముంబైలోని బొరివలి, ములుండ్ ప్రాంతాల్లో బచ్చన్ కుటుంబానికి ఉన్న బహుళ అపార్ట్‌మెంట్లు ..నివాసాలు వారి భారీ ఆస్తుల జాబితాలో భాగమై ఉన్నాయి. అయితే ఈ ఆర్థిక అంచనాలు వివిధ బహిరంగ నివేదికలు ..పబ్లిక్ సోర్సెస్ ఆధారంగా రూపొందించబడినవే అయినా? ఐష్ రేంజ్ ఏంటో ఇవి చెప్పకనే చెబుతున్నాయి. వెండితెరపై ఐశ్వర్యారాయ్ చివరిసారిగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన -పొన్నియిన్ సెల్వన్: ××-లో నందిని -ఊమై రాణిగా ద్విపాత్రాభినయం చేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. అటుపై గ్యాప్ తీసుకున్నా? ఆమె గ్లామర్, గ్లోబల్ ప్రొఫైల్ , బ్రాండ్ వాల్యూ ఏమాత్రం తగ్గలేదని చెప్పడానికి ఆమె పుట్టినరోజు సందర్భంగా ట్రెండ్ అవుతున్న వార్తలే నిదర్శనం. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు ఐశ్వర్యారాయ్ అందించిన సేవలు, విదేశీ వేదికలపై ప్రదర్శించిన ప్రతిభ ప్రశంసలనే కాకుండా బలమైన ఆర్థిక ఆధారాన్ని కూడా తెచ్చిపెట్టాయి. మాజీ మిస్ వరల్డ్‌గా గ్లామర్‌ను నిలబెట్టుకుంటూనే కుటుంబ బాధ్యతలను ..వ్యాపార సామ్రాజ్యాన్ని సమర్థవంతంగా బ్యాలెన్స్ చేస్తున్న తీరు నేటి యువ నటీమణులకు గొప్ప పాఠం లాంటిది.

'దురంధర్' ఫీమేల్ వెర్షన్ 3000 కోట్లు తెచ్చేస్తుందట!

సినీ పరిశ్రమలో నటీమణుల విషయంలో వివక్ష ఉందనే ఆరోపణలు నిన్న మొన్నటివి కావు. సినీ పరిశ్రమలో నటీమణుల విషయంలో వివక్ష ఉందనే ఆరోపణలు నిన్న మొన్నటివి కావు. మేల్ స్టార్స్‌తో పోలిస్తే వారికి దక్కే సౌకర్యాలు, పారితోషికాలు, సినిమాల బడ్జెట్లు చాలా పరిమితంగా ఉంటాయనేది కాదనలేని వాస్తవం. థియేటర్లకు ప్రేక్షకులను రప్పించే సత్తా కేవలం స్టార్ హీరోలకు మాత్రమే ఉందనే సాంప్రదాయ భావనలో మేకర్స్ ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిస్థితి మారాలని, మహిళా నటులకు కూడా సరైన గుర్తింపు, సమానమైన ప్రాధాన్యత దక్కాలని సినీ రంగంలోని పలువురు కథానాయికలు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు.గిన్నిస్ రికార్డ్ సృష్టించిన ఈ 'చంద్రముఖి' నటిని గుర్తుపట్టారా? ఈ క్రమంలోనే బాలీవుడ్ స్టార్ నటి కృతి సనన్ లేవనెత్తిన ఒక ఆలోచన ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పఠాన్, ధురంధర్ వంటి భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలను మహిళా ప్రధాన పాత్రలతో తెరకెక్కించినా ప్రేక్షకులు ఆదరిస్తారని ధైర్యంగా వ్యాఖ్యానించారు. నిర్మాతలు కాస్త తెగించి మగ నటులతో తీసే చిత్రాలకు సమానంగా బడ్జెట్, క్వాలిటీ మేకింగ్, భారీ ప్రమోషన్లు కేటాయిస్తే.. మహిళా నటీమణులు కూడా భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్లను తమ భుజస్కంధాలపై విజయవంతంగా నడిపించగలరని కృతి అభిప్రాయపడ్డారు. నాయికా ప్రధాన చిత్రాలపై పరిశ్రమ చూపిస్తున్న బడ్జెట్ వ్యత్యాసాన్ని ఈ వ్యాఖ్యలు ప్రముఖంగా ఎత్తిచూపుతున్నాయి. సాధారణంగా భారీ విజువల్ ఎఫెక్ట్స్, పవర్ ఫుల్ యాక్షన్ కొరియోగ్రఫీ, ప్రైమ్ థియేట్రికల్ రిలీజ్ వంటివి ఎక్కువగా స్టార్ హీరోల చిత్రాలకే దక్కుతుంటాయి. నాయికా ప్రాధాన్యత ఉన్న సినిమాలకు తక్కువ బడ్జెట్లు కేటాయించడం వల్ల అవి విజువల్ ప్రమాణాల్లో వెనుకబడిపోతున్నాయనే అభిప్రాయం ఉంది. మగ హీరోలతో సమానమైన కాన్వాస్ ఇస్తే మహిళా నటులు కూడా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయం సాధించగలరని కృతి ధీమా వ్యక్తం చేశారు. అయితే మహిళా ప్రాధాన్యత ఉన్న యాక్షన్ సినిమాల బాక్సాఫీస్ ఫలితాలు పరిశ్రమకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. రాజీ, క్రూ, స్త్రీ, స్త్రీ 2 వంటి చిత్రాలు కమర్షియల్‌గా సంచలన విజయాలు సాధించినా.. ఇటీవల ఆలియా భట్, శార్వరి నటించిన అత్యంత భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రం -అల్ఫా- బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశపరిచింది. -అల్ఫా- చేదు అనుభవం కళ్లముందే



ఉన్నప్పటికీ కృతి సనన్ ఈ స్థాయిలో మాట్లాడటం గమనార్హం. మగ హీరోల సినిమాలు వరుసగా విఫలమైనా నిర్మాతలు వారిపై మళ్లీ మళ్లీ వందల కోట్లు పెడతారని, అదే మహిళా చిత్రాలు ఒక్కటి పరాజయం పాలైనా వెంటనే బడ్జెట్లకు కోతలు విధిస్తారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే -దురంధర్- ఫీమేల్ వెర్షన్ 3000 కోట్లు తెచ్చేస్తుందా? అంటూ కూడా కొందరు నెటిజనులు కృతిని ఎదురు ప్రశ్నించడం ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. ఏదేమైనా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోవాలంటే పరిశ్రమలో నిలకడైన నమ్మకం, ధైర్యమైన పెట్టుబడులు చాలా అవసరం. కేవలం ఒకరిద్దరి ప్రయత్నంగా కాకుండా మంచి కథలు, అంతర్జాతీయ స్థాయి స్టంట్ కొరియోగ్రఫీ, భారీ విజువల్స్‌తో సినిమాలను రూపొందించినప్పుడే మహిళా యాక్షన్ చిత్రాలకు సరైన మార్కెట్ ఏర్పడుతుంది. నిర్మాతలు కృతి సనన్ చెప్పినట్లుగా రిస్క్ తీసుకుని ధైర్యమైన నిర్ణయాలు ముందుకు తీసుకెళ్తే.. మునుముందు భారతీయ సినిమాలో ఒక కొత్త శకం ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

గాడ్ ఫాదర్స్ లేరు.. పర్ఫెక్ట్ కథల కోసం ఆగను!

అందాల భామగా విశ్వవేదికపై భారతదేశం తరఫున కిరీటాన్ని దక్కించుకోవడం ఏ యువతికైనా జీవితంలో అత్యున్నత మైలురాయి. అందాల భామగా విశ్వవేదికపై భారతదేశం తరఫున కిరీటాన్ని



దక్కించుకోవడం ఏ యువతికైనా జీవితంలో అత్యున్నత మైలురాయి. 20 ఏళ్ల ప్రాయంలోనే మిస్ వరల్డ్ టైటిల్‌ను గెలుచుకున్న మానుషి చిల్లర్ ఆ తర్వాత గ్లామర్ .. ప్రతిభతో బాలీవుడ్ చిత్రసీమలోకి అడుగుపెట్టారు. అయితే సినిమా రంగంలోకి ప్రవేశించిన కొత్తలో అందరిలాగే తాను కూడా ఎన్నో కలలు కన్నారు. కానీ గడిచిన కొన్ని ఏళ్లలో ఇండస్ట్రీ పోకడలను గమనించిన అమ్మడు సరికొత్త సత్యాన్ని గ్రహించారు. -ప్రతి ప్రాజెక్ట్ మీ డ్రీమ్ జాబ్ కావాలని లేదు. కొన్నిసార్లు అది మిమ్మల్ని మీ లక్ష్యానికి మరింత చేరువ చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది- అనే మానుషి స్టేట్‌మెంట్ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సినీ కుటుంబ నేపథ్యం లేని నటీనటులకు బాలీవుడ్‌లో ప్రయాణం ఎంతటి సవాళ్లతో కూడుకున్నదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎలాంటి గాడ్ ఫాదర్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎవరైనా వచ్చి మనకోసమే ప్రత్యేకంగా అద్భుతమైన కథను రాసిపెడతారని ఎదురు చూడటం అత్యాశే అవుతుంది. మానుషి కూడా ఈ వాస్తవాన్ని చాలా త్వరగానే గ్రహించారు. పరిశ్రమలో కెరీర్‌ను నిలబెట్టుకోవడానికి ప్రతి అవకాశాన్ని ఒక మెట్టుగా మలచుకోవాలే తప్ప పర్ఫెక్ట్ రోల్ కోసం ఇంట్లోనే కూర్చుని సమయం వృథా చేయకూడదనే క్లారిటీ తో ఉంది. కొత్తగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఉత్సాహంలో ఇతరుల సలహాలు, అభిప్రాయాలను వినడం సహజం. కానీ అనుభవం పెరిగేకొద్దీ ఇతరుల అభిప్రాయాలు సొంత ఆలోచనలను ముంచెత్తుతాయని తెలుసుకున్నారు. తన అంతరాత్మ చెప్పిన మాట విని తాను సొంతంగా తీసుకున్న ప్రతి నిర్ణయమే తనకు అసలైన సంతోషాన్ని తెచ్చిపెట్టిందని నమ్ముతారు. సినిమాలతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, ఇతర వ్యాపార రంగాల ద్వారా తాను సాధించిన ఆర్థిక స్వావలంబనే తనకు నటనపై ఒత్తిడిని తగ్గించిందని కేవలం ఆర్థిక అవసరాల కోసం కాకుండా ఇష్టంతో పనిచేసే స్వేచ్ఛను ప్రసాదించిందని స్పష్టం చేశారు. శ్రీశాంత్ =ఖుఎ - త్రివిక్రమ్ ఛాన్స్.. హీరోయిన్లకు ఎంత కలిసొచ్చింది! సినిమాల విషయానికి వస్తే విక్రాంత్ మాస్సేశ్‌తో కలిసి నటిస్తున్న తాజా చిత్రం తనకెంతో ప్రత్యేకమైన అనుభూతిని మిగిల్చిందని మానుషి తెలిపారు. ముంబైలో చదివిన అత్యంత ఆసక్తికరమైన స్క్రిప్ట్‌లలో ఇదొకటని, ఇందులో వాడిన సరికొత్త సాంకేతికత నటనతో పాటు సినిమా మేకింగ్ మెకానిక్స్ పై కూడా చక్కటి అవగాహన కల్పించిందన్నారు . చివరి క్షణం వరకు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసే కథాంశం అందరినీ కచ్చితంగా ఆకట్టు కుంటుందని ధీమా వ్యక్తం చేసారు. గ్లామర్ ప్రపంచం వెలుపల ఫ్యాషన్ విషయంలో కూడా మానుషి చాలా క్లారిటీతో ఉన్నారు. ఇతరులను మెప్పించడం కోసం డ్రెస్ చేసుకోవడం కంటే తనకు ఏది సౌకర్యంగా అనిపిస్తుందో అదే ధరించడానికి ఇష్టపడతారు. సాధారణ టీ-షర్ట్, జీన్స్ .. వివిధ సిల్హౌట్‌లలో ఉండే నల్లటి దుస్తులు తన వార్డ్‌రోబ్‌లో ఎప్పటికీ ప్రత్యేకమేనని చెబుతారు. ఫ్యాషన్ బ్లాగర్ల అభిప్రాయాల కోసం కాకుండా తనకంటూ ఒక స్టైల్ స్టేట్‌మెంట్‌ను ఏర్పరచుకోవడానికే మానుషి ప్రాధాన్యత ఇస్తారు.

'ఫ్యామిలీ ప్యాక్' ఇంటర్వెల్ పై కొత్త రూమర్ ?

'సామజవరగమన' లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత హీరో శ్రీవిష్ణు మరియు దర్శకుడు రామ్ అబ్బరాజు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'ఫ్యామిలీ ప్యాక్'. ఈ సినిమా ఇంటర్వెల్ లో వచ్చే కామెడీ ఎపిసోడ్ అదిరిపోతోందని.. ఈ సీక్వెన్స్ మొత్తం శ్రీవిష్ణు పాత్ర చుట్టూ డిజైన్ చేశారట. ఈ ఎపిసోడ్ సినిమా మొత్తానికే స్పెషల్ కామెడీ ఎపిసోడ్ లా ఉంటుందట. శ్రీవిష్ణు మార్క్ పంచ్ లు ఈ ఎపిసోడ్ లో ఫుల్ గా ఉంటాయట. సినిమాలు చూడండి కాగా సంక్రాంతి పండుగ సందడిలో ఈ చిత్రం పూర్తి హాస్యభరిత అనుభూతిని అందిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఎందుకంటే.. పండుగ వాతావరణానికి పక్కా కామెడీ సబ్జెక్ట్ సరిగ్గా సరిపోతుంది. ఎలాగూ 'సామజవరగమన'కి సూపర్ హిట్ స్క్రిప్ట్ అందించిన రైటర్స్ భాను భోగవరపు, నందు ఈ చిత్రానికి కూడా కథ-మాటలు అందిస్తున్నారు.మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అభిరామి, సాక్షి మహదోల్కర్, నరేష్, మురళీ శర్మ, వెన్నెల కిషోర్, సుదర్శన్, మాస్టర్ రేవంత్ తదితరులు కీలక తారాగణంలో ఉన్నారు. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197